




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం

15 ఏప్రిల్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

- ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడి
- ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్టు ప్రకటన
- మే, జూన్ నెలల్లో ప్రత్యక్ష పోరాటాలను ప్రారంభించనున్నట్టు వెల్లడి



## ఆ నౌకలనే అడ్డుకుంటున్నాం: అమెరికా సెంట్ కామ్ ప్రకటన

- ఇరాన్ ఓడరేవులపై అమెరికా పూర్తిస్థాయి సైనిక దిగ్బంధనం
- ఆపరేషన్‌లో పాల్గొంటున్న 10,000 మంది సైనికులు, 12కు పైగా యుద్ధనౌకలు
- తొలి 24 గంటల్లో 6 వాణిజ్య నౌకలను వెనక్కి పంపిన బలగాలు
- ఏ దేశ నౌక అయినా ఇరాన్ పోర్టులకు వస్తే నిలిపివేస్తామని స్పష్టీకరణ

# లోక్‌సభ సీట్ల పెంపులో ఈ విధానాన్నే అనుసరించాలి



- దామాషా ప్రకారం సీట్లు పెంచితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం
- దానివల్ల జనాభా విస్ఫోటనం ఉన్న ఉత్తరాదిమధ్యభారత రాష్ట్రాలకే లాభం
- అందుకే 50% జనాభా లెక్కన, మరో 50% ఆర్థికాభివృద్ధి ప్రకారం సీట్లు పెంచాలి
- ఈ అంశంపై చర్చలు, ఏకాభిప్రాయ సాధనకు అఖిలపక్ష భేటీ నిర్వహించాలి
- ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

హైదరాబాద్: 'ప్రొరాటా (దామాషా) పద్ధతిలో లోక్‌సభ సీట్ల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి 850కి పెంచితే జనాభా నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుంది. కేంద్ర నిధుల కేటాయింపుల్లో ఇప్పటికే వివక్షకు గురవుతున్న దక్షిణాది రాష్ట్రాలకు ఇది మరో ఎదురుదెబ్బ అవుతుంది. దేశ ఆర్థిక వికాసానికి గణనీయంగా సహకారం అందించే దక్షిణాదికి ప్రాధాన్యం, ప్రాతినిధ్యం పార్లమెంటులో తగ్గిపోతుంది. జనాభా విస్ఫోటనం ఉన్న ఉత్తరాదిమధ్యభారత రాష్ట్రాలు లాభపడతాయి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రొరాటాకు బదులు హైబ్రిడ్ మోడల్‌లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ విషయంలో దక్షిణాదికి అన్యాయం జరగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చల కోసం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఏకాభిప్రాయ సాధనతోనే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 131వ

- మిగతా 2వ పేజీలో



## మహిళా రిజర్వేషన్లతో చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం

- మహిళల భాగస్వామ్యంతో 'వికసిత్ భారత్'సాధ్యం
- మీ స్థానిక ఎంపీలకు లేఖ రాయండి
- ప్రత్యేక సమావేశాల్లో పాల్గొనేలా ప్రోత్సహించండి
- మహిళలకు ప్రధాని మోదీ లేఖ

న్యూఢిల్లీ: లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభలకు జరిగే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేస్తే భారత ప్రజాస్వామ్యం మరింత బలోపేతమై, చైతన్యవంతంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు కోటా అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మహిళలకు మంగళవారం లేఖ రాశారు. లేఖను 'ఎక్స్'లో పోస్టుచేశారు. విధానాల రూపకల్పన, కీలక నిర్ణయాల్లో మహిళామణులు క్రియాశీలక పాత్ర పోషిస్తే 'వికసిత్ భారత్'దిశగా మన ప్రయాణం మరింత బలం పుంజుకుంటుందని వెల్లడించారు. అందువల్ల మన అభివృద్ధి పథానికి మరింత ఊపునిచ్చేందుకు చేయగలిగినదంతా చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ విషయంలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. 2023లో 'నారీశక్తి వందన్ అధినియం'ఆమోదానికి దారితీసిన పరిణామం ఇదేనని వివరించారు. వచ్చే ఎన్నికల్లో చట్టం అమలుకు వీలుగా రాజ్యాంగ సవరణ తీసుకొస్తున్నట్లు తెలిపారు. మహిళల ఇప్పటికే బహుళ రంగాల్లో రాణిస్తున్నారని, చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధానమంత్రి తేల్చిచెప్పారు.

2లో



## వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీని తిప్పికొట్టాలి


- టీడీపీ క్యాడర్‌కు నారా లోకేశ్ దిశానిర్దేశం
- క్లస్టర్ ఇన్‌చార్జులతో నారా లోకేశ్ 'కాఫీ కబుర్లు'
- పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు
- ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని సూచన
- నా రెడ్ బుక్ సమాజం కోసమైతే, జగన్ రాజారెడ్డి రాజ్యాంగం విధ్వంసం కోసమని విమర్శలు

2లో



## ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం బయటకు రావొద్దని

- మధ్యాహ్నం 11 నుంచి 3 గంటల వరకు బయటకు రావొద్దని సూచన
- ఉపాధి హామీ కార్మికులు జాగ్రత్తలు పాటించాలన్న సీతక్క



## లోక్‌సభ స్థానాలు 850కి పెంపు!

- తుది సంఖ్యపై డీలిమిటేషన్ కమిషన్‌దే నిర్ణయం
- రాష్ట్రాలకు గరిష్ఠంగా 815, యూటీలకు 35
- వాటిలో 280 దాకా మహిళలకు కేటాయింపు
- మహిళా రిజర్వేషన్ల అమలుకు 3 బిల్లులు
- రేపు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం

2లో

# క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

- టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు
- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ప్రారంభం
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏఐ, క్వాంటం నైపుణ్యాల్లో 45 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రణాళిక
- డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించనున్నట్టు వెల్లడి
- స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం టెస్ట్‌బెడ్‌లను అభివృద్ధి చేసినట్టు తెలిపిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవం, అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను రాష్ట్రంలో ఆవిష్కరించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్', గన్నవరంలోని మేధా టవర్స్‌లో '1క్యూ' పేరిట ఏర్పాటు చేసిన క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జాతికి అంకితం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్, క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, ధ్రువీకరించే సామర్థ్యం కలిగిన తొలి రాష్ట్రంగా అవతరించింది.



# తాజ్ పూర్ లో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా, బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్
### ముఖ్య అతిధులుగా భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సి ఐ





భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో డా, బి. ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని తాజ్ పూర్ లో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా స్థానిక సీ.ఐ చంద్రబాబు, ఎస్ హెచ్ ఓ అనీల్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, దళిత పీడిత బహుజన వర్గాల స్వేచ్ఛ కోసం వారు రచించిన రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి, నరేందర్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాల్ రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, మరియు మాజీ సర్పంచ్ లు,అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది

# సంస్థాన్ లో ఘనంగా అంబేద్కర్135వ జయంతి వేడుకలు

### - హాజరైన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు.సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ గారి ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ గారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక దినోత్సవం

దేవరకొండ ఏప్రిల్ 14 వార్త మిర్రర్::వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో జాతీయ అగ్నిమాపక దినోత్సవ పురస్కరించుకొని వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందికి శాల్వాలతో ఘన సన్మానం నిర్వహించారు. అదేవిధంగా రెండు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు ఏఎస్ ఐ జాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో 66 మంది సిబ్బంది అభాసులైన సందర్భంగా జాతీయ అగ్నిమాపక దినోత్సవం జరుపుకుంటున్నారని ఈ జాతీయ అగ్నిమాపక దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు అగ్నిమాపక సిబ్బందిని గుర్తించి కాలువతో సన్మానించడం చాలా ఆనందంగా ఉందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 10 వ వార్డ్ కౌన్సిలర్ గుద్దేటి మాధవి సత్యంగారు ముఖ్య అతిథిగా పాల్గొని అగ్నిమాపక సిబ్బందికి జాతీయ అగ్నిమాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూజ లు బిలీదే మాధవి గోవిందు కొండయ్య వాసవి క్లబ్ జాయింట్ సెక్రెటరీ నీల సంజీవ కుమార్ వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి వెంకన్న గారు వాసవి క్లబ్ కార్యదర్శి బెలిదె రవీందర్ వాసవి క్లబ్ సభ్యులు నీల ప్రణీత్ అగ్నిమాపక సిబ్బంది సైదా నాయక్ నాగరాజు చందూలాల్ జహంగీర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# నిజాం నగర్ లో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

డిండి ఏప్రిల్ 14 వార్త మిర్రర్:::ఈ శతాబ్దపు మహా మేధావి,కోట్లాది బ్రతుకుల్లో భరోసాగా అన్నపు కంచంలో మెతుకై మెరిసిన అన్నార్తుల ఆశా దీపమైన డా॥బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నేడు నిజాంనగర్ గ్రామంలో డా॥బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిజాంనగర్ గ్రామ సర్పంచ్ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని వారు కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా సర్పంచ్ గారు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య, వార్డు సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘ నాయకులు, అంబేద్కర్ అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



# కత్తితో కాకుండా కలంతో యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ప్రత్యేక ప్రతినిధి (వార్తా మిర్రర్) ఏప్రిల్ 14:

అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం ప్రారంభించిన అనిల్ కుమార్ రెడ్డి

కత్తితో గన్నుతో కాకుండా కలంతో పెన్నుతో పోరాట యుద్ధం చేసి గెలిచిన యోధుడు అన్ని వర్గాలకు హక్కులను సాధించిన ధీరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈరోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్,కొల్లూరి రాజు, 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగల రేణుక ప్రదీప్ లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ నివాళులర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ కత్తితో కాకుండా కలంతో ఎలా పోరాడాలో గన్నుతో కాకుండా పెన్నుతో సమాజ అసమానతలపై తిరుగుబాటు చేయాలో అంబేద్కర్ చూసి నేర్చుకోవాలని, ఈ ప్రపంచంలో అత్యంత జ్ఞానవంతుడు సుమారుగా 32 డిగ్రీలు సంపాదించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని, ఐక్యరాజ్యసమితి అగ్రరాజ్యం అమెరికా యావత్ ప్రపంచం అంతా అంబేద్కర్ కీర్తించడం అంటే భారతదేశానికి అంబేద్కర్ తీసుకువచ్చిన గుర్తింపు అందరం అర్థం చేసుకోవాలని ప్రపంచంలో భారతదేశం ఈ స్థాయిలో ఉందంటే అంబేద్కర్ రచించిన పటిష్టమైన రాజ్యాంగమే కారణమని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరం ముందుకు వెళ్లాలని సుమారు 1000 మంది రోగులు వారి బంధువులు పేదలు సామాన్య ప్రజలకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేష్ చిస్తి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ సుమయ్య తబస్సుశీ, తాహీరా బబ్లు, జంగిటి వినోద్, గుర్రాల శ్రీనివాస్, నాయకులు దర్గాయి గణేష్, జాలిగం శివ, నీలం నరసింహ, దర్గాయి శ్యామ్ కుమార్, కుతాడి సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# భారత కరెన్సీ నోటుపైన అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి- కత్తుల రాంబాబు

### - రాజ్యాంగం రూపంలో హక్కులను అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎనలేనిది.



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్135 వ జయంతిని పురస్కరించుకొని సామాజికవేత్త, కత్తుల రాంబాబు మాట్లాడుతూ తరతరాల నుంచి అసమానతులను, అణచివేతలకు పోయినటువంటి సంబంధ వర్గ ప్రజల యొక్క బానిస సంఖ్యలను తెంచి రాజ్యాంగం రూపంలో హక్కులను అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అని అన్నారు. భారత రాజ్యాంగం రాకముందు క్షుద్రైనటువంటి ప్రజలు చదువుకునే హక్కు లేదు, రాజకీయం చేసిన హక్కు లేదు, ఇలాంటి తరుణంలో రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించి న గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. భారత కరెన్సీ నోటు పైన అంబేద్కర్ గారి ఫోటోను ముద్రించాలని, రాజకీయం ద్వారా మాత్రమే బతుకులు బాగుపడతాయని శుద్దులు రాజకీయంగా ముందుకు రావాలి అప్పుడే మన హక్కులు సాధించబడతాయని తెలియజేశారు సామాజికవేత్త కత్తుల రాంబాబు



# కమలాపూర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 14 వార్త మిర్రర్ దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు దుబ్బ వెంకటయ్య, నల్ల నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూసమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని వారు కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.....



మాదాపూర్ వార్త మిర్రర్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంజయ్య నగర్,సిద్దిక్ నగర్ ,కాలనీ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదంతరం సాయంత్రం రాలిను తీశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్ని మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా బాబాసాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## అంబేద్కర్ జయంతి సందర్భంగా తార్నాక సండే మార్కెట్‌లో ఘన వేడుకలు

### ...వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తార్నాక సండే మార్కెట్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్, జింకల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం పద్మారావు గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యాభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రామేశ్వర్ గౌడ్, శివ, యాదగిరి, రాకేష్, అరుణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## సమానత్వ సందేశంతో ఆకన్‌పల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ.



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి 14.


ఆకన్‌పల్లి గ్రామంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి కుమార్ నాయక్ గారు మాట్లాడుతూ మహిళలకు విద్య, రాజకీయాలు మరియు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని తెలిపారు. ఈరోజు తాను సర్పంచ్ పదవిలో ఉండటానికి, దేశానికి మహిళ రాష్ట్రపతి అవకాశం రావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ గారేనని పేర్కొన్నారు. మహిళల దృష్టిలో అంబేద్కర్ గారు వర్ణించలేని దేవుడిగా నిలిచారని అభివర్ణించారు. అంబేద్కర్ గారి ఆలోచనలు ప్రతి యువతకు ఆదర్శమని, సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి, పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ అశ్విని, ఉపసర్పంచ్ ఆయిల కవిత, వార్డు సభ్యులు నరసింహ, ఎర్ర శ్రీకాంత్, రాజు, సంతోష్, శంకరయ్య, దేవేందర్, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, యాదయ్య, సుధాకర్, వినోద్, లక్ష్మణ్ తదితరులు, అంబేద్కర్ యువజన నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని, అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పార్టీనాయకులు, అంబేద్కర్ గారి అభిమాన సంఘం నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు.



## మాదాపూర్ వార్డు ఆఫీస్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాదాపూర్ వార్డు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఎ అసోసియేషన్ నాయకులు సయ్యద్, అజారుద్దీన్, అంజలి, సంతోష్ ఘటించి మాట్లాడారు. దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన గొప్ప మనిషి అని కొనియాడారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డం శాంతి కుమార్,సంతోష్ శ్రీనివాసరెడ్డి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశం మరువలేని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి నమసుమంజలి అనిల్ కుమార్ యాదవ్....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మసీద్ బండ గ్రామంలోని విగ్రహానికి పూలమాల వేసినమసుమంజలరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కోట్లాది పీడిత, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ గారి కృషి అపారమని, ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారని అన్నారు. తద్వారా అందరికి సమాన హక్కులు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దళితుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. సభాపతి స్థానాన్ని దళితవర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంది అని అన్నారు. 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందామని తెలిపారు.విద్య, హక్కులు, అవకాశాల్లో సమానత్వం సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు.ఈ జయంతి సందర్భంగా మసీద్ బండ లోని మాదిగ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ వెంకటేశ్వర్లు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టీపీసీసీ



కార్యదర్శి సామల్ కార్తీక్,మారబోయిన మహేష్ కుమార్ యాదవ్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ గోపాల్ , ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్ లావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: ఎంఎస్ఎఫ్ పిలుపు

సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (వార్త మిర్రర్): భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల ఆవరణంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షుడు, పరిశోధక విద్యార్థి ఎల్. నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు.సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వంతో కూడిన సమతాసమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మిడేల్లి తిరుమలేష్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంపటి శ్రీకాంత్, ఓయూ ప్రధాన కార్యదర్శి రఘు, సతీష్, కుమార్, వైభవ్, శివ, నీలేష్, ప్రవీణ్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఆత్మగౌరవ భవనాలపై గాంధీభవన్‌లో వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14 : బీసీ ఆత్మగౌరవ భవనాలను కాపాడాలని కోరుతూ కురుమ, ముదిరాజ్ తదితర బీసీ కులాల నాయకులు గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఓబీసీ విభాగం కన్వీనర్ కేతూరి వెంకటేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీసీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు దేవునూరి లక్ష్మణ్, గురునాథ్ కురుమ, కొంగల పాండు మాట్లాడుతూ తెలంగాణలో 36 బీసీ కులాల కోసం నిర్మించిన ఆత్మగౌరవ భవనాలు ఇంకా వినియోగంలోకి రాక ఖాళీగా ఉండటం ఆందోళనకరమన్నారు. కోకపేటలో నిర్మించిన గందుల దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనం సైతం ప్రారంభమైనప్పటికీ వినియోగం లేకుండా ఉండటాన్ని ప్రశ్నించారు.ఈ భవనాలను ప్రైవేటు విద్యాసంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, బీసీ విద్యార్థుల హాస్టళ్లుగా వినియోగించాలన్నారు. పాత ట్రస్టులను రద్దు చేసి, అన్ని జిల్లాల బీసీ సంఘాలకు ప్రాతినిధ్యం ఉండేలా కొత్త ట్రస్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రొఫెసర్ కంచె ఐలయ్య, షెఫర్డ్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, విమలక్క తదితరులు కూడా ఈ అంశంపై స్పందిస్తున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాలు ఆందోళనకు దిగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు నాయకులు పాల్గొన్నారు.



## దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్: రామచందర్ రావు



సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (వార్త మిర్రర్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా లాలాపేట చౌరస్తాలో ఆయన విగ్రహానికి బిజెపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, పోచయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్, సుక్క గణేష్ ముదిరాజ్, వీరన్న, ప్రకాష్ గౌడ్, అనూష, యు. మల్లేష్, అనిత, రాము వర్మ, శ్రీనివాస్ చారి, గునిగంటి కేదారి, కరుణాకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్

కల్వకుర్తి ఏప్రిల్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్ పేర్కొన్నారు.మంగళవారం కల్వకుర్తి కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎం. నాగరాజు, కోశాధికారి బి. ప్రశాంత్, లైబ్రరియన్ డి. శేఖర్, ప్రెస్ సెక్రటరీ రాంగోపాల్, సీనియర్ న్యాయవాదులు చిందం కృష్ణయ్య, బి. అమరేందర్, జే. లక్ష్మీనారాయణ, కే. వెంకటరమణ, మల్లెపల్లి జగన్, లక్ష్మణ్ రాజు, బి. మల్లేష్ యాదవ్, జయంతి కుమార్, ఎముక జంగయ్య, సిహెచ్ శ్రీనివాస్, శివకుమార్, నరేష్, జి. కృష్ణ, వంశీకృష్ణ, కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ లో ("అరైవ్ అలైవ్) - రోడ్డు భద్రత"అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా వారోత్సవాల సదస్సును నిర్వహించారు. పెరుగుతున్న రహదారి ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మరియు అతి వేగాన్ని నియంత్రించుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యత' అనే నినాదంతో ప్రజలల్లో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రహదారి నిబంధనలు పాటిద్దాం – సురక్షితంగా గమ్యాన్ని చేరుకుందాం అని ఎస్.ఐ సుధీర్ రావు పేర్కొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చెపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీంధర్, మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు, ఆర్ ఐ దేవదాస్, పద్మయ్య ,అంబేద్కర్ సంఘం నాయకులు గుఱ్ఱం రత్నాకర్, మారంపల్లి సాయికుమార్, పురె శ్రీనివాస్, లింగంపల్లి రాజేష్, బాపురపు నర్సయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మనాటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు అల్లె పురుషోత్తం, కలమడుగు రమేష్, అజ్జు, కౌన్సిలర్ కల్లెడ ధర్మపురి, భూక్యా రాకేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జీవితం ఆదర్శం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 14 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం దేశంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. రాయికల్ లో పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎంఈవో ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్, లక్కడి రాజరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, ఉపాధ్యకులు బాపురావు, మండల అసోసియేట్ అధ్యక్షులు కడుకుంట్ల అభయ్ రాజ్, సిలివేరి రమేష్, ఊసకోల రాము, ఉపాధ్యాయులు మాచర్ల మహేష్, వేల్పుల గంగారాజం, రాచర్ల చంద్రశేఖర్, ధ్యావనపెల్లి సురేందర్, సామల్ల గంగాధర్, ఉడుత రమేష్, చల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.



## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం -- ఉప్పల ట్రస్ట్

కల్వకుర్తి ఏప్రిల్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన మాధగోని ఎల్లమ్మ అనే ఒంటరి మహిళ ఇంటి నిర్మాణం అసంపూర్తిగా ఉందని ఉప్పల వెంకటేష్ అనుచరుడు దారమోని గణేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఉప్పల ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో సిమెంట్ అందజేయడం జరిగింది.గ్రామ పెద్ద ఇప్ప సాయిబాబు తన వంతుగా సహకారం బ్యాగుల సిమెంట్ బ్యాగుల ఎల్లమ్మ ఇంటి నిర్మాణానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇప్ప సాయిబాబు, దారమోని గణేష్, మాజీ వార్డు సభ్యులు ఖాజా, పెద్దరాజు లక్ష్మమ్మ, రోడ్డ ప్రభాకర్, బాలస్వామి గౌడ్, తుమ్మిశెట్టి రాజు, రామస్వామి, దశరథం, ఆంజనేయులు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 14

వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ పథకం కూలీలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ దేవుని రవి సూచించారు. మంగళవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని చెర్లాకొండాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశానికి ఆశ కార్యకర్త తో వెళ్లి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వేకువ జామునే కూలీలు పనులకు వెళ్లాలని సూచించారు. ఎండ వేడిమి పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు మధ్య మధ్య నీడలో విశ్రాంతి తీసుకుంటూ శరీరాన్ని చల్లగా ఉంచుకుంటూ పనులు చేయాలన్నారు. తల తిప్పడం, వాంతులు, విరోచనాలు, అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ సలహాలు తీసుకొని చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఇందూరి రాకేష్, ఏఎన్ఎం లత, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడికి ఎస్ఎస్ సి 97-98 బ్యాచ్ మిత్రుల ఆర్థిక సహాయం

### నిమ్మనగోటి నారాయణ కుటుంబానికి 29500/- ఆర్థిక సాయం అందజేత

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి



నల్లగొండ జిల్లా ఈదులూరు గ్రామ వాసి నిమ్మన గోటి నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు విషయం తెలుసుకున్న ఎస్ ఎస్ సి 1997/98 బ్యాచ్ మిత్రులందరి సహకారంతో 29500/- రూపాయల ఆర్థిక సహాయం అందించిన మిత్రులు ఈ కార్యక్రమం లో వెంకట్ కుమార్, శేఖర్, యాదగిరి, అచ్చయ్య ,పాల్గొనటం జరిగింది ఇక ముందు కూడా మిత్రులలో ఎవ్వరికి ఎం కష్టం వచ్చిన మిత్రులు అందరం కలసి అండగా ఉంటాం అని తెలియజేయ్యటం జరిగింది



## సీతాఫల్మండిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (వార్త మిర్రర్): భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సీతాఫల్మండి కూడలిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, అంటరానితనం నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, జగదీష్ గౌడ్, పుప్పాల విజయ్, చిరంజీవి రాజు, శేషిరేఖ, సాయి, మురళీకృష్ణ, చంద్రమోహన్, వెంకటస్వామి, రామారావు, శంకర్, గడ్డం ప్రసాద్, చందర్ ముదిరాజ్, శ్రీను యాదవ్, బాలకృష్ణ, విక్రమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధనగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (వార్త మిర్రర్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బౌద్ధనగర్ పార్క్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలబూత్ రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్, మాజీ కార్పొరేటర్లు కంది నారాయణ, కంది శైలజ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, అంటరానితనం నిర్మూలనకు జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటస్వామి, బెలిదే రవి, నందు, సచిన్, చందర్ ముదిరాజ్, శ్రీను యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న దళిత రాజ్యాధికార సమితి నాయకులు





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని దళిత రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ని హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి శ్రీనివాస్ మరియు ఎస్ సి, ఎస్ టి అట్రోసిటీ విజలన్స్ హైదరాబాద్ జిల్లా కమిటీ నాయకులు బోయిని ఎల్లేష్ జంబూల అరుణ బైక్ ర్యాలీ కి స్వాగత పలికి ప్రారంభించారు మలక్పేట్ నియోజకవర్గం లోని చదరఘాట్ నుండి ముసరాం బాగ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు బి . సురేష్ ప్రధాన కార్యదర్శి అజాద్ ఆలం ఉఅధ్యక్షులు ఆడపు లక్ష్మణ్ రాష్ట్ర నాయకులు మధు జిల్లా నాయకులు గడ్డం దశరథ .బాబీ, పుప్పాల లక్ష్మి నారాయణ,రాజేష్, రమేష్,వినోద్ తదితర నాయకులు, పాల్గొన్నారు

## సీతాఫల్‌మండి డివిజన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (వార్త మిర్రర్): సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్‌మండి డివిజన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబెద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్, మేకల కీర్తి హర్ష కిరణ్, రాచమల్ల కృష్ణమూర్తి, ఈఎల్ ప్రతాప్, కందాడి నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, ఆకారం రమేష్, అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, సాయి దత్తు, ఇవి నరేష్, కుమారస్వామి, సత్యనారాయణ, శ్యామ్, శ్రీనివాసరావు, కొమురయ్య, బైరి సురేష్, అమరావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడని, ఆయన ఆలోచనలు ప్రపంచానికి మార్గదర్శకమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు "జై భీమ్" నినాదాలతో అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని ప్రతిజ్ఞ చేశారు.



## కిష్టంపేట లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 14 రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, కార్యదర్శి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, మాజీ ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ నాయకులు, దళిత సంఘాల నాయకులు, ఏఎన్ఎం లు, మహిళా సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయన సేవలను స్మరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజానికి స్వేచ్ఛ, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రపంచంలోని పలు రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగంలో ప్రజలకు అవసరమైన ప్రాథమిక హక్కులను పొందుపరిచారని తెలిపారు. అనంతరం ఏ.ఎం.సి మాజీ డైరెక్టర్ జోగినిపెల్లి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూ మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు హిందూ కోడ్ బిల్లు ద్వారా



వివాహం, విడాకులు, వారసత్వ హక్కులు, ఏకపత్నీవ్రతాన్ని చట్టబద్ధం చేయడానికి కృషి చేశారు. మహిళా సాధికారత, లింగ సమానత్వం కోసం ఆయన ఈ సంస్కరణలను ప్రతిపాదించారు. ఈ బిల్లుకు వ్యతిరేకత రావడంతో, మహిళల హక్కుల కోసం తన న్యాయ మంత్రి పదవికి 1951లో రాజీనామా చేశారని అన్నారు.

## లింగంపల్లి గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### ఇంటర్ విద్యార్థుల విజయానికి గ్రామంలో సత్కారం

### పోలీసు విభాగంలో ప్రతిభ చూపిన సురేష్ కు అభినందనలు.

వార్త మిర్రర్ నవాబుపేట్ ఏప్రిల్ 14



లింగంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఘన నివాళులు అర్పించగా, జైభీమ్ నినాదాలతో గ్రామం మారుమోగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో లింగంపల్లి గ్రామ సర్పంచ్ శోభ పరమేశ్వర్ మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని, సమాజంలో ఉన్న అణచివేతలను తొలగించి సమానత్వం నెలకొల్పడానికి జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల భాగంగా గ్రామంలోని ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సన్మానించి, వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, అంబేద్కర్ విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నిరూపించారని, ఆయన




స్ఫూర్తితో విద్యార్థులు మరింత కృషి చేసి ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామంలో ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. సన్మానం పొందిన విద్యార్థులు కూడా తమకు లభించిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేసి, భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పోలీసు విభాగంలో తలారి సురేష్ వీడియో చిత్రీకరణ విభాగంలో పతకం సాధించడం పట్ల అభినందనలు తెలుపుతూ, ఆయనను ప్రత్యేకంగా సన్మానించి గ్రామానికి గౌరవం తీసుకొచ్చినందుకు ప్రశంసించారు. యువతకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. అంబేద్కర్ ఆశయాలను గుర్తుచేసుకుంటూ సమాజ అభివృద్ధికి అందరూ కట్టుబడి ఉండాలని గ్రామ ప్రజలు సంకల్పించారు.



## హాయత్ నగర్ బార్ అసోసియేషన్ హాల్ లో పూలే ,అంబేడ్కర్ జయంతి వేడుకలు

### మహనీయుల సేవలను ఆదర్శంగా తీసుకోవాలి- న్యాయవాది రామ్మోహన్ సాగర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి



హయత్ నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రామ్మోహన్ సగర ఆధ్వర్యంలో నేడు హయత్ నగర్ బార్ అసోసియేషన్ హాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే మరియు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. పలువురు న్యాయవాదులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని వారు సమాజానికి చేసిన సేవలను కీర్తిస్తూ, మహనీయుల సేవలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## వీర పట్నం గులాబీ వీరుడికి ఘన నివాళులు

### కర్నే అరవింద్ జ్ఞాపకాలను మరువలేము.. మా నుండి దూరం కావడం బాధాకరం.



ఇబ్రహీంపట్నం వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నే అరవింద్ మృతి బాధాకరమని పలువురు నేతలు ఇబ్రహీంపట్నం వారి నివాసంలో కర్నే అరవింద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్నే అరవింద్ జ్ఞాపకాలను మరువలేమని చిన్న వయసులో మా నుండి దూరం కావడం చాలా బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్, కొండ గిరి గౌడ్ ,దయాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు



## ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద అంబేద్కర్ జయంతోత్సవాలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (వార్త మిర్రర్): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఘనంగా మహనీయుని జయంతి ఉత్సవాలు

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 14 ( వార్త మిర్రర్):సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో దళిత విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిలకరాజు చందన రాజు, స్థానిక ఎస్సై జగన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి మరియు మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు దళిత యువత సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ



కీసర, వార్త మిర్రర్, ఏప్రిల్ 14 : మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి దాయర (వెంకులోనిగుట్ట) లో వెలిసిన హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రతినిధులు, చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి నేతృత్వంలో ట్రస్ట్ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.దేవాలయాల మధ్య ఆధ్యాత్మిక, ధార్మిక అనుబంధాన్ని పటిష్టం చేయడం తమ ముఖ్య ఉద్దేశం అన్నారు.

## సమాజంలో భక్తి భావనను పెంపొందించడం,

భక్తులందరి శ్రేయస్సు కోసం స్వామి వారి ఆశీస్సులు కోరామని అన్నారు .ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# ఘనంగా డాక్టర బి,ఆర్ అంబేద్కర్ జయంతి

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 14 ( వార్త మిర్రర్)

నారాయణపురం మండల కేంద్రంలోని గుజ్జ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈ ఎల్ వి భాస్కర్,అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా గుజ్జ గ్రామంలో అంబేద్కర్ నివాళులు అర్పించి గుజ్జ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని సర్పంచ్ పాలకవర్గానికి అన్ని విధాలుగా నేను అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది,గతంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఇరుగుదిండ్ల శ్రీనివాస్ మరియు భాస్కర్ అన్న సహకారం మరువలేనిది అని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర కవితా సైదులు, ఉప సర్పంచ్ ఎలిజాల శ్రీను, ఎర్ర వెంకటేష్, యాదవ రెడ్డి, చాడా నరసింహ, పగిళ్ల శ్రీకాంత్, ఎర్ర శ్రీశైలం,ఎర్ర సాయికుమార్, ఎర్ర హరి, చాడ శ్రీను, నల్ల రామకృష్ణ, చాపల సందీప్, బర్ల రాజు, , నాగేష్, దోటి రాములు, ఎర్ర అనిత, మౌనిక, హానుమాయమ్మ, సంతోష, గ్రామస్తులు ,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు





# ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి

కాప్రా, వార్తా మిర్రర్, ఏప్రిల్ 14 :సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, న్యాయవేత్త, ఉన్నతవిద్యవంతుడు, ముఖ్యంగా అణగారిన వర్గాలపై ఉన్న అసమానతలను ఎదుర్కున్న మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని పలువురు వక్తలు కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రధాన శిల్పి, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం లాంటి అంశాలను రాజ్యాంగంలో ప్రతిబింబించి అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం శ్రమించారని అన్నారు. మహిళల హక్కుల కోసం, విద్యాప్రాముఖ్యత, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు నేటి యువతకు ప్రేరణ. విద్యను సమాజ మార్పు కోసం ఆయుధంగా మార్చారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశ ఆణిముత్యం అని, అటువంటి మహనీయుని స్మరించుకోవడం మనందరి హక్కు అన్నారు. ఆ మహానుభావుడి 135 వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో జమ్మి గడ్డ చౌరస్తా వద్ద మహనీయుల ఆలయం వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మి గడ్డ జ్ఞానమల టీమ్ ఆర్గనైజర్ తాదురి గగన్ కుమార్, తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్, సీనియర్ నేతలు కొమ్ము ఉపేందర్, గోబేరు రమేష్, వెంకటేష్, ముప్వ శ్రీనివాస్ కుమార్,జ్ఞానమల టీమ్ సభ్యులు ఎస్ ఏ రహీమ్, నరసింహ, శ్రీనివాస్, నాగేష్, కరుణాకర్, రవి, దయానంద్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ నేతగా కేసీఆర్ కృషి చేశారు

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో నేను విజయం సాధించనప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. జరిగిన పరిణామాలు నన్ను కొద్దిగా మానసిక శోభకు గురిచేసిన గత 20 మాసాల నుండి అంతర్గతంగా మన హక్కుల సాధన కొరకు పోరాటం చేశాను. మున్సిపాలిటీ కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే తరుణం ఉండే నాకు రాయికల్ కు వస్తే సొంత ఇంటికి వచ్చినట్టు ఉంటుంది. మున్సిపల్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి మంత్రి వచ్చినప్పుడు నూతన జిల్లా అధ్యక్షుడు కూడా వచ్చాడు. కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆరోజు అందరం కూడా పార్టీ కొరకు కష్టపడ్డ వారికి గుర్తింపు ఇవ్వాలని అన్నాం. రాయికల్ పట్టణానికి సంబంధించి 12 వార్డులకు నాలుగు వార్డ్ లు ఇచ్చారు. వాళ్లు కుట్రపూరితంగా 8 టికెట్లు తీసుకుంటే గెలిచింది ఒక్కటి. ఇది సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. ఇట్టి తీర్పు అనేది రాయికల్ ప్రజానీకశీ తీర్పుకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చిన్నా భిన్నం అయ్యింది. రాయికల్ లో కాంగ్రెస్ పార్టీ దిగజారడానికి కారణం ఎవరు అని అడుగుతున్నాను. నాలుగు దశాబ్దాలుగా పార్టీలో ఉన్న నన్ను పొమ్మనలేక పొగబెట్టారు. ప్రజా జీవితం జీవితకాలం కొనసాగేదే, ఉన్న పార్టీ విడిచి అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి పోయే వాడు ఒకడుంటాడు. కానీ మనం ప్రజాక్షేమం కొరకు ఒక ముందడుగు వేస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమా నేతగా కేసీఆర్ కృషి చేశారు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశారు. గతంలో రైతు శిస్తు ఉండేది కానీ కేసీఆర్ వ్యవసాయం అభివృద్ధి చెందాలని ఎకరానికి పంటకు 5000 చొప్పున సంవత్సరానికి ?10,000 ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన నుండి ఒక రైతుబంధు ఇచ్చి మూడు ఎగ్గొట్టిండు. రైతుకు ఒక ఆత్మ ధైర్యం నింపిన వ్యక్తి కేసీఆర్. పంటల బీమా పథకం అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు పంట బీమా పథకం ఊసు లేదు, మూడు సంవత్సరాలలో పంట నష్టపోయిన వారికి పంట నష్టం ఇచ్చిన దాఖలాలు లేవు. కేసీఆర్ కంటే మెరుగు అయిన పాలన కావలనీ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. కానీ ఇప్పుడు వీళ్ళకంటే కేసీఆర్ నయం అని జనాలు అంటున్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తా అన్నారు ఎం అయింది తులం బంగారం అన్నారు. కేసీఆర్ ఉండగా కేసీఆర్ కిట్టు ఇచ్చిండు, ఇప్పుడు కేసీఆర్ కిట్టు ఎం అయింది అని అన్నారు. రైతుబంధు 15,000 ఇస్తామని అసలుకే మోక్షం లేదు 3 పంటల రైతుబంధు ఇవ్వలేదు అని అన్నారు. కేసీఆర్ ప్రతి గ్రామంలో వైకుంఠ దామలు కట్టారు. పల్లె ప్రకృతి వనాలు ప్రతి ఊర్లో చెట్లు పెట్టారు కేసీఆర్. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ కేసీఆర్ ఇచ్చాడు. ఆ ట్రాక్టర్ ద్వారా ప్రతి రోజు ఇంటి ఇంటికి చెత్త సేకరిస్తుంది. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గ్రామ అభివృద్ధికి మీరు ఒక రూపాయి ఇచ్చారా? సర్పంచుల హక్కులను కొల్లగొడుతున్నారు. వారి డిజిటల్ కీ వారికి ముందు ఇప్పించండి, అసలు సర్పంచులకు ఎం చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి ఉడుము లెక్క సొచ్చిండు రావడంతోనే గీత గీసుకున్నాడు ఎవరిని ఎలా తొక్కాలి ఒక్కొక్క మెట్టు ఎట్లా ఎక్కాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాడు. రాహుల్ గాంధీని కూడా కథం చేసిండు. రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి కర్నాటక, తెలంగాణలో అధికారం తీసుకువస్తే ఈ రెండు రాష్ట్రాలు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి కాకుండా చేశాయి. కర్ణాటక తెలంగాణలో ఆశించిన ఫలితాలు వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితుండే. నా భవిష్యత్తు మీ చేతిలో ఉంది నాకు అండగా నిలబడండి ఆశీర్వదించండి భవిష్యత్ ప్రయాణం కలిసి కొనసాగుదాం అన్నారు.

# అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త...

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 135 జయంతి వేడుకలు..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 14

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ మొదుగల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొనడం జరిగింది. తనంతరం చైర్మన్ చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ రకదాన శిబిరంలో 40 మంది స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగింది.అంబేద్కర్ సీనియర్ నాయకులు కొరగొని లింగస్వామి,బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య,ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకే కాకుండా సంపండ వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త, పండితుడు మరియు వివిధ మతాల ఆలోచనాపరుడు.1936 ఆగస్టు 15న, ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి, ఎక్కువగా శ్రామిక వర్గ ప్రజలను కలిగి ఉన్న ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు.1942 సంవత్సరంలో ఆయన భారత గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక సభ్యుడిగా నియమితులయ్యారు. 1946 సంవత్సరంలో, ఆయన బెంగాల్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. అదే సమయంలో అతను తన "శూద్రుడు ఎవరు?" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ప్రచురించబడింది.



స్వాతంత్ర్యం తరువాత, 1947 సంవత్సరంలో, దేశ మొదటి ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మొదటి మంత్రివర్గంలో ఆయన న్యాయ మరియు న్యాయ మంత్రిగా నియమితుల య్యారు, కానీ 1951 సంవత్సరంలో, కాశ్మీర్ సమస్య, భారతదేశ విదేశాంగ విధానం మరియు హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాన మంత్రి నెహ్రూ విధానంతో విభేదాలను వ్యక్తం చేస్తూ, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.రాజ్యాంగ ముసాయిదా కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మూడు రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నారు.1932 సంవత్సరంలో, డాక్టర్ అంబేద్కర్ మహాత్మా గాంధీతో 'పూనా ఒప్పందం'పై సంతకం చేశారు, దీని ద్వారా దళిత తరగతులకు ప్రత్యేక ఓటర్లను డిమాండ్ చేసే ఆలోచనను ఆయన విరమించుకున్నారు (కమ్యూనల్ అవార్డు)1952 సంవత్సరంలో, కొలంబియా విశ్వవిద్యాలయం అతనికి గౌ.ఐ డిగ్రీని ప్రదానం చేసింది. భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా. అనే శీర్షికతో నియమించబడింది. 1955లో ఆయన 'భాషా స్థితిపై ఆలోచనలు' అనే పుస్తకాన్ని ప్రచురించారు.1990 సంవత్సరంలో, ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' లభించింది. అన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి,బోయ రామచంద్రం, ఆరుట్ల నర్సింహా, బోదుల రామచంద్రం, పురు శంకర్, ఉదరి నరేష్, పురు నరేష్,బోదుల స్వామి, బోదుల శ్యామ్,బోదుల గణేష్,ఆరుట్ల రాజు,సాయి జీవన్, శశికిరణ్, విగ్నేష్,రాకేష్, వంశీ, మహిపాల్, బబ్లు ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాము,చింతల సాయిలు, పస్తం గంగ రాములు, ఉదరి నరసింహ, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# సంస్థాన్ లో ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,( వార్త మిర్రర్ ) ఏప్రిల్ 14: మండల కేంద్రం సంస్థాన్ నారాయణపురంలో డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా. బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ అధ్యక్షత వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ.దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ రూపశిల్పిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ. అంబేద్కర్ జీవితం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి, సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని వివరించారు.?ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం నాయకులు ధరణి సాయిలు, బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, గుండమల్ల రమేష్, కట్ట కృష్ణ, గుండమల కృష్ణయ్య, కట్ట బౌరేష్, మందుగుల శ్రీనివాస్, మహేశ్వరం సంజీవ,గుండమల్ల లింగస్వామి, ఏము యాదయ్య,ఈసం శివకుమార్, నరేష్ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ?మాజీ ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ ఎర్పుల అంజమ్మ,మహ్మదబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య,దుబ్బాక బాస్కర్ ,చిలువేరు అంజయ్య, గనం నర్సింహ్మ దళిత బహుజన సంఘం నాయకులు మండల ప్రజలు పాల్గొన్నారు.






# హైదరాబాద్ లో సీఎం రేవంత్ తో జగిత్యాల కాంగ్రెస్ నాయకుల మీట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 14

జగిత్యాల కాంగ్రెస్ ముఖ్య నేతలు వచ్చి కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారితో మాట్లాడుతూ తాజా పరిస్థితుల పై వారితో మనసు విప్పి మాట్లాడాను. జీవన్ రెడ్డి ని నేను ఎప్పుడూ తక్కువ చేసి చూడలేదు... ఆయన మర్యాదను తగ్గించేలా మాట్లాడలేదు. 2023 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం అంతా కష్టపడ్డాం. పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించాం. కానీ, ఆయన నిజామాబాద్ నుంచి పోటీ చేస్తానని కోరినా పార్టీ టికెట్ ఇచ్చింది. దురదృష్టవశాత్తు ఆయన ఓడిపోయారు. మొండి పట్టుతో జీవన్ రెడ్డి పార్టీ వీడారు. 40 ఏండ్లు ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను మోసం చేసి... దుర్మార్గుడైన కెసిఆర్ తో జతకట్టారు. జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టుకుని నిలబడటం అత్యంత బాధాకరం. ఈనాటికీ నేను ఆయన గౌరవానికి భంగం కలిగేలా ఒక్క మాట మాట్లాడలేదు. మీరంతా అండగా నిలబడండి... మళ్లీ కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొద్దాం. ధైర్యంగా ఉండండి...త్వరలోనే కార్యకర్తలను కలిసేందుకు జగిత్యాలకు వస్తా. అంతా కలిసికట్టుగా జగిత్యాలను అభివృద్ధి చేసుకుందాం. వ్యక్తికంటే పార్టీ ముఖ్యమని నిరూపించిన మీ అందరినీ అభినందిస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలతో అన్నారు.

# 16.04.2026 రోజున రాయికల్ లో మండల సమావేశం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 14

మం.ప్ర.ప. రాయికల్- ప్రజా పాలన-ప్రగతి నివేదిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్ లో భాగంగా తేది. 16.04.2026 రోజున ఉదయం 09.30 గంటలకు మండల కేంద్రములో సమావేశం గురించి, జిల్లా కలెక్టర్, జగిత్యాల ఆదేశములు, ప్రత్యేక అధికారి, మండల ప్రజా పరిషత్ రాయికల్ సూచనలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన-ప్రగతి నివేదిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్ యందు తేది. 16.04.2026 రోజున రాయికల్ మండల కేంద్రము లో సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలు గురించి విస్తృతంగా చర్చించుటకు, దిగువ చూపిన కార్యక్రమాల లబ్దిదారుల జాబితా గ్రామ సభలో చదివి వినిపించుటకు స్పష్టమైన ఆదేశాలు కలవు. కాబట్టి రాయికల్ మండల సమస్త గౌరవ సర్పంచులు, గౌరవ వార్డు సభ్యులు, పంచాయతి కార్యదర్శులు గార్లు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, రైతు సంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు మరియు ఇతర అన్ని శాఖల అధికారులు తప్పకుండ ఇట్టి సమావేశమునకు హాజరు కావలసిందిగా కోరనైనది. ఇట్టి సమావేశం రాయికల్ మండల కేంద్రములోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేయనైనది.1. కొత్త రేషన్ కార్డులు, 2. ఇందిరమ్మ ఇండ్లు, 3. గృహ జ్యోతి (200) యూనిట్ల ఉచిత కరెంటు, 4. రైతు భరోసా, 5. రైతు రుణ మాఫీ, 6. సన్న వడ్లు బోనస్,7. మహాలక్ష్మి గ్యాస్ సిలిండరు, 8. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 9. ఆరోగ్యం మరియు వైద్యం పై, 10. విద్య పై,11. ఇతర సంక్షేమ పథకాల పై, కావున ఇట్టి విషయములో సమస్త రాయికల్ మండల స్థాయి అధికారులను కోరునది ఏమనగా, మీ శాఖకి సంబంధించి లబ్దిదారుల వివరాలు మండల ప్రజా పరిషత్ కార్యాలయమునకు సమర్పించి సమావేశం జరిగే రోజున పూర్తి వివరాలతో తేది.16.04.2026, రోజున ఉదయం 09.30 గంటలకు హాజరు కావలసిందిగా రాయికల్ ఎంపిడిఓ చిరంజీవి ఒక ప్రకటన లో కోరారు.